మెనూ ప్రకారం భోజనం అందించాలి

● కలెక్టర్ సంతోష్

గద్వాల/ధరూరు, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం ధరూర్ మండలం మార్లబీడులో ఉన్న కేటీదొడ్డి ఎంజేపీటీబీసీ డబ్ల్యూఆర్ ఈఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో కలిసి రాత్రిబస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ చేసి తరగతి గదులు రిజిస్టర్, మెనూ, వసతిగృహా పరిసర ప్రాంతాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గొప్పస్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ, ప్రయత్నం, తమపై విశ్వాసం ఉండాలని సూచించారు. చదవడమే కాకుండా దాని అసలైనా అర్థాన్ని, ప్రాముఖ్యతను పూర్తిగా గ్రహించాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు లాజికల్ ఆలోచనను అభివృద్ధి చేసుకుంటూ చదవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఆహార నాణ్యత పర్యవేక్షణలో జరిగిన లోపాలకు సమాధానం ఇవ్వాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు తగిన ఆహారం అందించడంలో జాప్యం, నాణ్యత లోపం ఉన్నందున కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

● అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

గద్వాల, ఫిబ్రవరి 8 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్‌లను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో సంఘాల బలోపేతం కోసం సీఆర్‌పీ ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సంఘాల శక్తిని పెంచడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లు సంబంధిత గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సమావేశంలో ఏపీడీ నర్సింహులు, మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత ఉన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలి

పెండింగ్‌లో ఉన్న ధరణీ దరఖాస్తులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తాసీల్దార్‌లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తాసీల్దారులతో పెండింగ్ ధరణీ, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ధరణీ, ప్రజావాణి, మీసేవా కేంద్రంలోని దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. కుల, ఆదాయ, ఓబీసీ సర్టిఫికెట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కొత్త రేషన్ కార్డులు పొందిన కుటుంబాల వివరాలను జత చేయాలని అధికారులకు ఆదేశించారు. మీసేవా కేంద్రాల ద్వారా పుట్టిన, మరణించిన సర్టిఫికెట్లు దరఖాస్తుదారులకు నిర్ధేశిత కాల పరిమితిలో అందేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని అన్ని మండలాల తాసీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్‌వో స్వామికుమార్, అధికారులు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

కాల్వ వద్ద రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

గట్టు, ఫిబ్రవరి 8 : నెట్టంపాడు ఎత్తిపోతల పథకం కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని, ఎవ్వరూ అధైర్యపడొద్దని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. నెట్టంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా గొర్లఖాన్‌దొడ్డి వద్ద కాలువలోని నీటి ప్రవాహాన్ని ఆయన శనివారం పరిశీలించారు. గత వారం, పదిరోజుల నుంచి కాలువకు నీటి సరఫరా ఆగిపోయిన నేపథ్యంలో ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కర్ణాటకలోని నారాయణపూర్ డ్యాం నుంచి జూరాలకు నీటిని వదలాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి కర్ణాటక సీఎం, సంబంధిత మంత్రులను కలిసినట్లు గా చెప్పారు. డ్యాం నుంచి దిగువకు 5 టీఎంసీలు వదలాలని కోరగా, 4 టీఎంసీల నీటిని వదలడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ నీరు డ్యాంకు చేరుకోగానే కాలువలకు సమృద్ధిగా నీటిని వదలనున్నట్లు స్పష్టంచేశారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు రామకృష్ణారెడ్డి, తిమ్మప్ప, చంద్రశేఖర్, కృష్ణయ్యగౌడ్, రామకృష్ణనాయుడు, మధుసూదన్‌రెడ్డి, తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 8 : ప్రజాపాలన, గ్రామ సభల్లో రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి ఎంపీడీవోలు, తాసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ సిబ్బంది బిజీగా ఉన్నందున ప్రజాపాలన, గ్రామసభల సమయంలో వచ్చిన రేషన్‌కార్డులకు సంబంధించిన దరఖాస్తులను తాసీల్దార్లకు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. తాసీల్దార్లు దరఖాస్తులను అందుబాటులోకి తీసుకొని ఫిబ్రవరి 12లోగా డేటా ఎంట్రీ చేసి డిజిటలైజేషన్ చేయించాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో యాదయ్య, ఎంపీడీవోలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

వనపర్తిలో పారిశుధ్యం పడకేసింది

● డంపింగ్ యార్డులుగా మారిన పరిసర ప్రాంతాలు
● పట్టణంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిల్ బృందం పర్యటన

వనపర్తిలో పరిసరాలను, పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 8 : పారిశుధ్యం పడకేయడంతోపాటు పరిసర ప్రాంతాలన్ని డంపింగ్ యార్డులుగా మారిన వైనం వనపర్తి పట్టణంలో చోటుచేసుకున్నది. వనపర్తి పట్టణంలో బీఆర్ఎస్ తాజా మాజీ కౌన్సిల్ బృందం పర్యటించి పలు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్‌చైర్మన్ గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో బీఆర్ఎస్ మున్సిపల్ పాలన అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ మున్సిపల్ పాలనలో పరిశుభ్రత లోపించి అస్తవ్యస్తంగా తయారైందన్నారు. పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలనలో మరింత నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసిందని ఆరోపించారు. రూ.1.30కోట్లతో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన ఉపయోగించుకోకుండా చెత్తను రోడ్ల పక్కలో వేయడం వల్ల దుర్గంధం వస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పాస్‌గల్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లకు ఇరువైపులా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా రామా టాకీస్ వద్ద మొదట ప్రతిపాదించిన విధంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో భవిష్యత్‌లో వచ్చే వరదలతో తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. బ్రిడ్జి కింద చెత్తను, ప్లాస్టిక్ బాటిల్స్ వేయడం వల్ల వాటిని ఎత్తివేయకపోవడంతో దుర్గాంధంగా తయారైందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణ పారిశుధ్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ర మేశ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, కృష్ణ, నాగన్నయాదవ్, రవి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రహీం, ఇమ్రాన్, అశోక్, పరంజ్యోతి, డ్యానియేల్, గిరి, హేమంత్, రాము, శ్రీను పాల్గొన్నారు.

మెరుగైన విద్యను అందించేందుకు దోహపడుతుంది

ఐఎఫ్‌పీపై మాట్లాడుతున్న డీఈవో

గద్వాలటౌన్, ఫిబ్రవరి 8 : విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఐఎఫ్‌పీ బోర్డు ఎంతగానో ఉపయోగపడతాయని డీఈవో అబ్దుల్ ఘనీ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐఎఫ్‌పీ బయో సైన్స్ శిక్షణను శనివారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన విద్యావిధానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంవో ఏస్తేరురాణి, సెక్టోరియల్ అధికారి హంపయ్య, ప్రధానోపాధ్యాయుడు జహీరుద్దీన్, ఆర్‌పీలు రవిశంకర్, వీరన్న పాల్గొన్నారు.

ఢిల్లీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు అశోక్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 8 : ఢిల్లీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ అశోక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఢిల్లీలో ప్రజల తీర్పు రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి అసమర్థతకు నిదర్శనమన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో రాబోవు కాలంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి సమానంగా నడిపిన బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం తథ్యమని పేర్కొన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు పెట్టిన బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు మందరాము పాల్గొన్నారు.

పోలీస్ స్పోర్ట్స్‌మీట్‌లో పదోపటాలం సిబ్బంది ప్రతిభ

ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సన్మానిస్తున్న సాంబయ్య

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 8 : గత నెల 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో పదో పటాలం సిబ్బంది 5 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 7 బ్రాన్ మెడల్స్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వీరు శనివారం పదో పటాలానికి చేరుకోగా పదో పటాలం కమాండెంట్ సాంబయ్య, అదనపు కమాండెంట్ జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి వారిని పూలమాల, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆర్ఐలు వెంకటేశ్వర్లు, ఆర్పీసింగ్, రమేశ్‌బాబు, సత్యనారాయణ, సయ్యద్‌బాషా, సుధీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది అంతా దరఖాస్తుల పాలన

● బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య

అయిజ, ఫిబ్రవరి 8 : పరిపాలన చేయడం చేతగాక, చెప్పిన పథకాల అమలు చేయలేక, ఆరు గ్యారెంటీలకు పంగనామాలు పెట్టి, 420 మోసాలతో ప్రతిరోజూ జనాలతో తిట్ల దండకంతో ఊరేగుతున్న సీఎం రేవంత్‌రెడ్డి 14 నెలలుగా దరఖాస్తుల స్వీకరణతో కాలం గడుపుతున్నారని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య విమర్శించారు. శనివారం అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పథకానికి పదేపదే దరఖాస్తులు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. తాజాగా రేషన్ కార్డుల కోసం మళ్లీ మీసేవ ద్వారా దరఖాస్తు స్వీకరణకు సర్కారు యత్నించడంతో ప్రజలు మండిపడుతున్నారన్నారు. గతంలో స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్‌కార్డులను మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ప్రామాణికంగా తీసుకొని అర్హులకు రేషన్‌కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మత్తాలి, మాధవ్, పరశురాముడు, నాయకులు, తదితరుల పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు అందజేయాలి

రిలే దీక్షలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు జబ్బార్

అమరచింత, ఫిబ్రవరి 8 : పట్టణ శివారులో ఉన్న దుంపాయికుంటలో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పెదలకు ఇళ్ల స్థలాలను చూపించి ఇళ్ల పట్టాలు అందజేయాలని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం వనపర్తి జిల్లా మాజీ కార్యదర్శి జబ్బార్ దీక్షలు చేపట్టిన వారికి పూలమాలలు వేసి రిలే దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. 27 ఏండు సంవత్సరాల కిందట అమరచింత ఎమ్మెల్యేగా ఉన్న కొత్తకోట దయాకర్‌రెడ్డి 300 మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చినట్లుగా పట్టాలు అందించినా ఇప్పటి వరకు ప్రభుత్వాలు స్థలాలకు హద్దులు చూయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీంతో ఇళ్ల స్థలాలు లేని పేదలు 2 సంవత్సరాలుగా దుపాయికుంటలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు కలెక్టర్, ఆర్డీవో, తాసీల్దార్ స్థాయి అధికారులకు విన్నవించినా ఇప్పుడు, అప్పుడు అంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోకపోవడంతోనే నేడు దీక్షలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, మహిమూద్, గోపి, ఆజయ్, రమేశ్, గుడిసెవాసులు శ్రీనివాసులు, అనంతమ్మ, పెంటన్న పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు మినహాయింపు ఇవ్వాలి

పెద్దమందడి, ఫిబ్రవరి 8 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి అత్యవసర ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మోహన్‌రాజ్‌కు తపస్ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్, రవికుమార్, యుగంధర్, రవి, శశివర్ధన్ ఉన్నారు.

'బేటి బచావో- బేటి పడావో' దశాబ్ది ఉత్సవాలు

ధరూరు, ఫిబ్రవరి 8 : ఆడపిల్ల విద్యకు ప్రత్యేకమైన ప్రోత్సహం అందించేందుకే 'బేటి బచావో– బేటి పడావో' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మిషన్ శక్తి కోఆర్డినేటర్ జ్యోత్స్న అన్నారు. 'బేటి బచావో–బేటి పడావో' దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని దవాఖానలో సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైనాన్స్ లిటరసీ నాగరాజు, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

చాకల్‌పల్లి వాసికి ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్

వెంకటేశ్వర్‌రెడ్డి

గోపాల్‌పేట, ఫిబ్రవరి 8 : మండలంలోని చాకల్‌పల్లికి చెందిన పోతుల కృష్ణారెడ్డి లక్ష్మీదేవమ్మ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్‌రెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో డాక్టర్ నాళేశ్వరం శంకరం పర్యవేక్షణలో తెలుగు సినిమా గీతాలు కర్షక జీవన చిత్రణ అనే అంశంపై ఆయన పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. గ్రామీణ రైతు కుటుంబంలో పుట్టి పెరిగి తల్లిదండ్రుల ప్రోత్సహంతో డాక్టరేట్ పొందిన వెంకటేశ్వర్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

కేంద్రబడ్జెట్ ప్రజావ్యతిరేక బడ్జెట్

సమావేశంలో మాట్లాడుతున్న జబ్బార్

పాన్‌గల్, ఫిబ్రవరి 8 : కార్పొరేట్ సంస్థల కు అనుకూలంగా ప్రజావ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ ఉందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జబ్బార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 10న ప్రజాసంఘాల ఆధ్వర్యం లో చేపట్టిన ఛలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, నాయకులు భగత్, వెంకటయ్య, జంబులయ్య, కృష్ణ, భీమయ్య, సత్యం పాల్గొన్నారు.

వరి సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

రాజోళి, ఫిబ్రవరి 8 : మండలంలోని పచ్చర్ల గ్రామంలో రైతులు పండిస్తున్న వరి సాగు పద్ధతులను శనివారం శాస్త్రవేత్తలు పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్ కృష్ణ, టీ కిరణ్‌బాబు, డాక్టర్ శంకర్ పంటలను పరిశీలించి రైతులకు వరి సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. వారి వెంట ఏవో సురేఖ, ఏఈవో ఇబ్రహీంతోపాటు రైతులు పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తే చర్యలు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 8 : ప్రజల నుంచి ఇబ్బందికరంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల సర్కిల్ సీఐ శ్రీను ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సర్కిల్ కార్యాలయం వద్ద ట్రాన్స్‌జెండర్‌లకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో సీఐ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతోపాటు సంగాల పార్క్, మేలచేర్వు రోడ్డు, ఎర్రవల్లి చౌరస్తా రోడ్డుపై నిలబడి వాహనదారుల నుంచి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు పెద్ద మొత్తంలో ఆరోపణలు వస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో ఏ శుభకార్యం జరుగుతున్న అక్కడికి చేరుకొని దౌర్జన్యంగా డబ్బులు అడుగుతున్నారని, డబ్బులు ఇవ్వని పక్షంలో వారిపై దాడులకు దిగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇప్పటి నుంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాంటి వాటిని అన్ని మానుకోవాలని ట్రాన్స్‌జెండర్‌లకు సూచించారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● మోడల్ పాఠశాలల అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి

పెబ్బేరు : మాట్లాడుతున్న అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి

పెబ్బేరు, ఫిబ్రవరి 8 : పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలంగాణ మోడల్ పాఠశాలల అదనపు డైరెక్టర్ శ్రీనివాసాచారి టెన్త్ క్లాస్ విద్యార్థులకు సూచించారు. శనివారం ఆయన పెబ్బేరు మోడల్ స్కూలును సందర్శించిన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది క్రమశిక్షణనే అని, ప్రతి రోజూ వేకువ జాముననే నిద్రలేచి కఠినమైన సబ్జెక్టులను సాధన చేయాలన్నారు. అనంతరం ఆయన ప్రాక్టికల్స్‌ను, ఇంగ్లిష్ ల్యాబ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, ఫిబ్రవరి 8 : పదో తరగతి విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని బుసిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి రాబోయే టెన్త్ క్లాస్ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి జీవితంలో కీలకదశ అని, ఇక్కడ సాధించే విజయం మీమీ జీవితాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్టు వీరేంద్రనాథ్, హెచ్ఎం నాగయ్యగౌడ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పాన్‌గల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాసులు

ధరూరులో..

ధరూరు, ఫిబ్రవరి 8 : పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు శ్రద్ధతో చదవాలని ఎంఈవో రవీంద్రబాబు విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని ఓబులోనిపల్లి, మార్లబీడు పాఠశాలను ఆయన సందర్శించి, తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, ప్రతి విద్యార్థికి ఆపార్ నెంబర్ వచ్చేటట్లు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మార్లబీడులోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో సమావేశమై పది పరీక్షలో మంచి మార్కులతో సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PM సూర్యఘర్
★ 78000/- రూ॥ల సబ్సిడీ, 360 యూనిట్లు నెలకు ఫ్రీ, SBI లోన్ సౌకర్యం కలదు. మిగతా వివరాలకు సం॥ప్రు॥ NEW PLANER POWER SOLUSIONS, Newtown, Mahabubnagar. Cell:8686166354, 7842520780.
NT-MBNR

CHANGE OF NAME
★I, MOHAMMED GHIYASUDDIN, R/o. 13-138, Kaverammapeta, Jadcherla, Mahabubnagar-509 301, TS. Changed My Name as "MOHAMMED GAYASUDDIN, S/o. Mohammed Jahangeer".
NT-330465

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్ పోయినవి
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా! శ్రీమతి మనల్‌రఫత్ తండ్రి శ్రీ మహమ్మద్ ముజాహిద్ అలీ. నివాసం: ఇం.నెం. 14-5-121/ C/5, BK రెడ్డి కాలనీ, మహబూబ్‌నగర్ జిల్లా గారి యొక్క మహబూబ్‌నగర్ పట్టణంలో గల ప్లాటు అగగా భూమి సర్వే నెం.94లో ప్లాటు నెంబర్ 3 లో నిర్మించుకున్న గృహము ఇం.నెం. 14-5-121/ C/5, గల గృహము యొక్క లింక్ డీడ్ / డాక్యుమెంట్ నెం.10583/2012, తేది: 23-11-2012 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. కావున ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైన లభించినచో క్రింది నెంబరుకు తెలియపరుచగలరు.
శ్రీమతి మనల్ రఫత్ సెల్ నెంబర